## తెలుగు సాహిత్యం పరిశోధనకు గాను కావాలి రాఘవేందర్ కు డాక్టరేట్ పట్టా ప్రకటించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం ఎలువర్తి గ్రామానికి చెందిన కావాలి రాఘవేందర్ తెలుగు సాహిత్యంలో చేసిన విస్తృతమైన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక డాక్టరేట్( పి హెచ్. డి) పట్టాను ప్రకటించింది. నవంబర్ 15వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం ఈ మేరకు అధికారికంగా ప్రకటించింది. సూర్య ధనుంజయ్ పర్యవేక్షణలో కావలి రాఘవేందర్ సాహిత్య చరిత్రలు- తెలం గాణ సాహిత్యం అనే అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా కావాలి రాఘవేందర్ అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, సాహితీవేత్తలు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## బీసీలకు సంపూర్ణ న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లా సదాశివపేట హైదరాబాద్ గాంధీభవన్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల లో ఘనవిజయం సాధించిన బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినందలు తెలిపిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప బై ఎన్నికల్లో బీసీలకు చట్టసభల్లో పంపించాలనే ఆకాంక్షతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నవీన్ యాదవ్ గారిని బరిలో దింపి జూబ్లీహిల్స్ ఓటర్ మహాశయులకు కాంగ్రెస్ పార్టీ ప్రాముఖ్యత గురించి తెలియజేసి కాంగ్రెస్ పార్టీ మంత్రులను, ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు పనిచేసేలా కట్టుదిట్టంగా ఏర్పాటు చేసి నవీన్ యాదవ్ గారిని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా విజయం కైవసం చేసుకోవడం ఎంతో ఆనందదాయకం అని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమక్షంలో తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలోటిపిసిసి సీనియర్ నాయకులు ఇంచార్జ్ ఉపాధ్యక్షులు కుమార్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దయానంద్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహిళ కార్యకర్తలు, సంగారెడ్డి బీసీ సంఘం నాయకులు జి శంకర్ గౌడ్, హ్యూమన్ రైట్స్ సదాశివపేట డైరెక్టర్ రుద్ర శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేవెళ్ల ఘటనలో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు రూ.4,02 1001 ఆర్థిక సహాయం అందించిన చేవెళ్ల న్యూస్ గ్రూప్




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**ఇటీవల చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేవెళ్ల న్యూస్ గ్రూప్ ద్వారా 4,02,100 నాలుగు లక్షల రెండు వేల ఒక్కవంద రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు. రాఘవేందర్, మహేష్, శ్రీనివాస్, శ్రావణ్, పూర్ణచందర్, రాజు, తదితరులు గ్రామ మాజీ సర్పంచ్, పాల్గొన్నారు.

# కొడుకుని స్కూల్ నుండి తీసుకు వస్తూ తల్లి అనంతలోకాలకి

**- రోడ్డు ప్రమాదంలో తల్లి దుర్మరణం.భర్త, కొడుకుకి తీవ్ర గాయాలు**







**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్** మాసాయిపేట 44 వ జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందింది. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి (30) తన భర్త చందు, నాలుగేళ్ళ కుమారుడితో కలిసి రమంతపూర్‌లోని స్కూల్ నుంచి ఇంటికి తిరుగు ప్రయాణం వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది మాసాయిపేట సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వారి బైక్‌ను ఢీకొనడంతో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. భర్త చందు,చరణ్ కుమారుడికి గాయాలు కాగా వారిని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

# మానసిక దివ్యాంగులతో తారా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పండిత్ జవహర్లాల్ నెహ్రూ జన్మది నమును పురస్కరించుకొని నిర్వహించిన బాలల దినోత్సవం లో భాగంగా తారా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మానసిక దివ్యాంగుల ఆశ్రమాన్ని సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.చిన్నపిల్లల చేత చాచా నెహ్రూ గా పిలువబడే పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని జరిపిన బాలల దినోత్సవం లో భాగంగా తారా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సంగారెడ్డి పట్టణంలోని సబిత మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించి వారితో గడపడం జరిగింది. తమ వాలంటీర్లు తాము కూడా మీలో భాగస్వాములమని, వారిలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించడానికి వారితో గడపడమే కాకుండా, పెన్నులు మరియు బిస్కెట్స్ ను అందించడం జరిగింది. దివ్యాంగులందరినీ మనందరితో సమానంగా చూడాలని, వారు మనలో ఒకరని, సమాజంలో భాగస్వాములనీ, మనము వారికి ఆత్మస్థైర్యాన్ని ఇవ్వడానికి ఎప్పుడూ ప్రయత్నించినప్పుడే మనతో సమానంగా వారు సమాజంలో రాణించగలుగుతారని తెలిపినారు.వారిలో అ అంగవైకల్యం ఏ రూపంలో ఉన్న వారు మనందరి కంటే కూడా ప్రతిభావంతులని, అది సమాజంలో నిరూపించబడుతుందని కావున వారందరినీ మనతో సమానంగా సమాజంలో చూడడమే కాకుండా వారికి ప్రభుత్వము గాని పౌరులు గాని చేయూతను అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జగదీశ్వర్. ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న భీమ్ భరత్





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ శనివారం పలు వివాహ వేడుకలలో పాల్గొన్నారు. మొయినాబాద్ మండలం కంచమోనీ గూడ గ్రామానికి చెందిన సన్వల్లీ సరిత లచ్చి రెడ్డి దంపతుల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించారు. అలాగే అక్నపల్లి నరసింహ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం మాజీ అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి, కుమ్మరి గూడ యాదయ్య , బలరాజ్, శ్రీనివాస్, మల్లారెడ్డి, నక్క శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ఓం శ్రీ గురు బసవలింగాయ నమః

**- చైతన్యం శాశ్వతం శాంతం వ్యోమాతీతం నిరంజనం**
**- వాదబిందు కళాతీతం- తస్మైశ్రీ గురవే నమః**





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం శ్రీమన్ నిరంజన ప్రణవ స్వరూపులు లింగైక్య జగద్గురు విరూపాక్షనంద మహాస్వాముల వారి 53వ వార్షిక పుణ్యస్మరణోత్సవంశ్రీమన్ నిరంజన ప్రణవ స్వరూపులు లింగైక్య జగద్గురు నీలకంఠ లూమహాస్వాముల వారి ఆదేశానుసారముగా సదాశివపేట సంస్థాన పెద్దమఠం నందు శ్రీ మ.ని.ప్ర. డా శాంతలింగ మహాస్వాములవారు దుదుని ఆలంపల్లి మఠం గమ సమక్షమంలోఉదయం 8-15 నిలకు షటస్థల ధ్వజారోహణ. ఉ 9-00 గంటలకు భక్త మహేశ్వరులకు శివదీక్ష కారణాలు నిర్వహించడం జరిగింది తదుపరి 11-05 నిలకు పూజ్య గురువులు గద్దిగెకు మహాన్యాస పూర్వకముగా రుద్రాభిషేకము, సహస్రబిల్వార్చన, మంత్రపుష్పం, నైవేద్యం, మహా మంగళహారతి మ1-00 గంలకు మహాప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందని పెద్ద మఠం లింగానంద్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పూజ్య గురువర్యులు శ్రీ ష బ్రశివయోగి శివాచార్య మహాస్వాములు తంగడపల్లిపూజ శ్రీ అవధూత దత్తగిరి మహారాజ్ బద్దిపూర్ప్రధాన వక్తపూజ్యశ్రీ డా మహంతయ్య స్వామి తెలంగాణ దేవాలయ ధర్మాదాయ శాఖ, శ్రీ గందిగె రాజు అధ్యక్షులు వీరశైవ సమాజంఎల్లబజార్ శ్రీ చీల మల్లన్న అధ్యక్షులు వీరశైవ సమాజం చౌకి మఠం వీరశైవ సమాజంఎల్ల బజార్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిమిశెట్టి జయప్రకాష్అర్చక పురోహితులు శివ శ్రీ జంగం మహేష్ స్వామి చందు స్వామి, అంప్రాది రాచన్న, పలు మామిడి వీరేశం మరియు సమస్త రక్త బృందం పాల్గొన్నారు.

